# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 05-01-2021**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2021-01-05 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2021-01-06 | 2021-01-07 | 2021-01-08 | 2021-01-09 | 2021-01-10 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 6.0 | 4.0 | 0.0 | 0.0 | 4.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 29.4 | 29.0 | 30.3 | 29.1 | 29.7 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 23.0 | 22.1 | 21.3 | 21.1 | 22.6 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 96 | 96 | 96 | 96 | 95 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 74 | 76 | 70 | 70 | 73 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 19.1 | 20.8 | 23.7 | 24.4 | 23.4 |
| గాలి దిశ (డిగ్రీ) | 69 | 70 | 73 | 68 | 68 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 6 | 4 | 6 | 8 |

## వాతావరణ సూచనలు :

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై ఉండి అక్కడక్కడా తేలికపాటి జల్లులు కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 29-30 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రతలు 21-23 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

మామిడి పంటలో పక్షి కన్ను తెగులు నివారణగా కార్బండిజెమ్ 1 గ్రా. (లేక) థయోఫినేట్ మిథైల్ 1 గ్రా./లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వరిలో జింకు ధాతు లోపం కనిపించే అవకాశం వుంది. నివారణగా జింకు సల్ఫేట్ 2 గ్రా. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం పూత దశలో ఉన్న వేరుశనగ పంటలో అంతరకృషి చేపట్టి ఎకరాకు 200 కిలోల చొ.న. జిప్సం యొక్క వరుసల మధ్య చాళ్లలో వేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గుతున్నందున వరిలో అగ్గి తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా బీమ్ 0.6 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. • వరిలో జింకు ధాతు లోపం కనిపించే అవకాశం వుంది. నారు మడిలో ఆకులు మీద తుప్పు మచ్చలు కనిపిస్తే జింకు లోపంగా గుర్తించి లీటరు నీటికి జింకు సల్ఫేట్ 2 గ్రా. / లీ. నీటికి చొ.న. 5 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేసుకోవాలి. • ప్రధాన పొలంలో ఆకు ఈనెల మీద తుప్పు మచ్చలు వుండి మొక్క గిడసబారిపోయి ఎరువులు వేసిన కూడా ఎదగక పోయినపుడు జింకు లోపంగా నిర్ధారించుకొని 2 గ్రా. / లీ. నీటికి చొ.న. 5 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేసుకోవాలి. |
| బ్లాక్ గ్రామ్ | • ప్రస్తుతం మినుము మరియు పెసర పంటలలో పల్లాకు తెగులు వ్యాపింపజేయు రసం పీల్చు పురుగుల నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 గ్రా. (లేక) అసిఫేట్ 1.5 గ్రా./లీ. నీటికి చొ.న. కలిపి పంటపై పిచికారి చేసుకోవాలి (లేక) తెల్ల దోమ నివారణకు అసిటామిప్రైడ్ 2 గ్రా./ లీ. నీటికి చొ.న. కలిపి పంటపై పిచికారి చేసుకోవాలి • ప్రస్తుతం మినుము మరియు పెసరలో మారుకా మచ్చల పురుగు ఆశించే అవకాశం వుంది. నివారణగా థయోడికార్బ్ @ 1 గ్రా. (లేక) నొవల్యురాన్ 1 మి.లీ. + నువాన్ 1 మి.లీ./లీ. నీలికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |
| కంది | • ప్రస్తుతం కందిలో మారుకా మచ్చల పురుగు ఆశించే అవకాశం వుంది. నివారణగా థయోడికార్బ్ @ 1 గ్రా. (లేక) నొవల్యురాన్ 1 మి.లీ. + నువాన్ 1 మి.లీ./లీ. నీలికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |
| నువ్వులు | ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు నువ్వుల పంటలో రసం పీల్చు పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) డైమిథోయేట్ 2 మి.లీ. /లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మామిడి | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు మామిడి పంటలో పక్షి కన్ను తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం ఉంది. నివారణగా కార్బండిజెమ్ 1 గ్రా. (లేక) థయోఫినేట్ మిథైల్ 1 గ్రా./లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. • పూమొగ్గ దశలో వున్న మామిడి పంటలో పొటాషియం నైట్రేట్ (13-0-45) 10 గ్రా./లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | • వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాయతొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం ఉంది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| మిరప | • ప్రస్తుతం మిరపలో పైముడుత ఆశించే అవకాశం వుంది. నివారణగా వేప నూనె 5 మి.లీ. (లేక) స్పైనోసాడ్ 0.3 మి.లీ. (లేక) స్పైరోమెసిఫెన్ (ఒబెరాన్) 0.8 మి.లీ./ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |